విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : సోమవారం సా॥ 6-21
సహరీ : మంగళవారం ఉ॥ 04-46

మహావీర్ జయంతి సందర్భంగా
రేపు మాంసం విక్రయాలు బంద్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈ నెల 4వ తేదీన మహావీర్ జయంతి సందర్భంగా రేపు మాంసం విక్రయాలు బంద్ చేస్తున్నట్లు నగర పాలకసంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఆదేశాలు జారీ చేసినట్లు వీఏఎస్ డాక్టర్ రవిచంద్ తెలిపారు. మహావీర్ జయంతి సందర్భంగా నగరంలోని అన్ని చికెన్, మటన్ షాపులు, చేపల మార్కెట్లు అన్నింటికి సెలవు ప్రకటించినట్లు కమిషనర్ తెలిపారు. నగరంలోని కబేళకు కూడా సెలవు ప్రకటించినట్లు, ఎవరైనా నిబంధనలను పాటించకుండా షాపులు తీసి వ్యాపారం నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డ్రగ్స్ కలకలం!

- బెంగుళూరు టూ విజయవాడ
- డ్రగ్స్ రవాణాలో కృష్ణలంక రౌడీషీటర్
- పోలీసుల అదుపులో ముగ్గురు
- డ్రగ్స్‌తో పాటు గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ కేసులు నమోదు అవుతున్నాయి. హైదరాబాద్ వంటి నగరాల్లో మాత్రమే డ్రగ్స్ మాఫియా ఉండేది. ఇప్పుడు విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలకు కూడా డ్రగ్స్ దందా వ్యాపిస్తోంది. విజయవాడ ఎండీఎంఏ డ్రగ్స్ కలకలం సృష్టించాయి. డ్రగ్స్‌ను నగర పోలీసులు పట్టుకున్నారు. ఓ ఆర్టీసి డ్రైవర్‌కు స్కూల్ బ్యాగ్ ఇచ్చి విజయవాడలో అందజేయాలని ఓ ఆగంతుడు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాగ్‌లో ఉన్న దుస్తుల్లో డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బెంగుళూరు నుండి విజయవాడ వచ్చే ఆర్టీసీ డ్రైవర్ స్కూల్ బ్యాగ్ తీసుకువచ్చాడు. రాత్రికి విజయవాడ చేరుకున్న బస్సు డ్రైవర్ నుంచి ఓ యువకుడు వచ్చి బ్యాగ్‌ను తీసుకున్నాడు. సమాచారం అందుకున్న విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు డ్రైవర్‌తో పాటు ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ రౌడీషీటర్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తనఖీ చేయగా గంజాయి లభ్యమైంది. ఈ ముగ్గురు కొద్ది నెలలుగా బెంగుళూరు నుండి వివిధ మార్గల్లో డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ సరఫరా పై విజయవాడ పోలీసుల బృందం బెంగుళూరు వెళ్లి దర్యాప్తు చేయనుంది.

రోజుకి 4 స్కూల్స్ కూడా చూడలేరా?

4 నెలలుగా చెప్తున్నా లెక్క లేదా ?
అధికారులపై విద్యాశాఖ చీఫ్ సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం

విశాలాంధ్ర-అవనిగడ్డ : 4 నెలల నుండి చెబుతున్నా మీకు చెవులకి ఎక్కడం లేదా.. రోజుకి 4 స్కూల్స్ విజిట్ చేయమంటే ఎంఈఓలు చేయరు. డీఈఓ, ఆర్‌జెడీలు పట్టించుకోరు. సరిగ్గా పనిచేయకుండా మీరు జీతాలు ఎలా చేసుకుంటున్నారని విద్యాశాఖ చీఫ్ సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవనిగడ్డ ఏపి బాలుర వసతి గృహం-2ను శనివారం రాత్రి ఆయన ఆకశ్మిక తనిఖీ చేశారు. రోజుకి 4 స్కూల్స్‌ని తనిఖీ చేయమని ఎంఈఓలకు చెప్పినా పట్టించుకోవడం లేదని మీరు సరిగా పనిచేస్తే నేను రాత్రి వెళ్ళల్లో తిరగాల్సిన పని ఉండదుకదా అని ఎంఈఓ ఎం శివశంకర్‌రావులపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేయని ఉపాధ్యాయులు ఎంఈఓలపై చర్యలు తీసుకోకుండా మీనమీసాలు లెక్కించడం వలనే ఇలా జరుగుతుందని ఆర్‌జేడీ నాగవల్లీపై మండిపడ్డారు. 4 నెలల నుండి కార్యక్రమం చేపడితే ఎంఈఓలపై పర్యవేక్షణ లేకపోతే ఏలా అని డీఈఓ తెహెరా సుల్తానాపై ప్రవీన్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రధానంగా చేసేది 2 పనులేనని సమయానికి చదువు చెప్పడం, చెప్పినవి చూసి కరెక్ట్ చేయడం ఈ పనులు కూడా చేయకపోతే జీతాలు తీసుకోవడం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో విఫలం అయితే చర్యలు తప్పవని అధికారులు చేయాల్సిన పనులు తాను చేయాల్సి రావడం దురదృష్టకరం అన్నారు. పాఠశాల విద్యాశాఖ అంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రశ్నిస్తూ ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని మార్పు రాకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న జగన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : నిరుద్యోగ యువతను నట్టేట ముంచుతున్న జగన్ పరిపాలన మునిగిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాజీ మంత్రి కొల్లు రవీంధ్ర పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం నిరుద్యోగ రాష్ట్రంగా జగన్ పరిపాలన మారిపోయిందని, మన రాష్ట్రానికి ఇన్వెస్టర్ల రావాలంటే కమిషన్లు, వాటాలు ఇవ్వాల్సి వస్తుందని భయపడి రావడం లేదని అందువలన మన రాష్ట్రానికి రోజురోజుకి నిరుద్యోగులు పెరిగిపోతున్నారని ఆయన దుయ్యబట్టారు. పాదయాత్ర, ఎన్నికల సమయంలో యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేస్తానని 1,35,000 మందికి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి నేడు ఏ ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారని జగన్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలోనే మన రాష్ట్రానికి అనేకమంది పెట్టుబడిదారులు వచ్చారని ప్రస్తుతం జగన్ పరిపాలనలో రావడానికి సంకోసిస్తున్నారని ఆయన అన్నారు.వాలంటరీ వ్యవస్థ తీసుకొచ్చినప్పటికీ 5000 జీతం వారికి ఏ విధంగా సరిపోతుందో తెలపాలని ఆయన అన్నారు. బందరు పరిస్థితి అయితే మట్టి మాఫియా రెచ్చిపోయి కొట్టాను కోట్లు వెనకేసుకోవడం జరుగుతుంది తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, గోకుల్ శివ, కార్పొరేటర్లు దింటకుర్తి సుధాకర్, అనిత, ఇలియాస్ పాషా, బొడ్డు నాగరాజు, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలతో ప్రజలను వంచించిన జగన్ : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు,జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసపూరిత మాటల చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువత ను నిలువునా మోసం చేయటం జరిగింది అని పెడన నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ ధ్వజమెత్తారు. నాగేశ్వరరావుపేటలోని కాగిత స్వగృహంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చదువుకొన్న యువతకు 2.50 లక్షల ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తాం అని అబద్ధపు మాటలు చెప్పిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంను పరిపాలించే అర్హత లేదు అని కాగిత అన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగ యువత మేలు కోరి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కాగిత కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి బొల్లా వెంకన్న, మండలపార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, బొర్రఖాసి, జోగి గౌరిశంకర్ ఉన్నారు.

గుడివాడ ప్రజలను మోసం చేస్తున్న కొడాలి నాని : రావి

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయల్లో బ్రోకరుగా మాట్లాడుతూ, గుడివాడ అభివృద్ధి విషయంలో మాత్రం పెద్ద జోకరుగా మాటాడుతూ గుడివాడ ప్రజలను మోసం చేస్తున్న నీకు త్వరలోనే చుక్కులు చూపిస్తారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రావి మాట్లాడుతూ మన రాష్ట్రని నేడు గంజాయి రాష్ట్రంగా మార్చిన జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చేపేందుకు సిద్ధంగా ఉనరన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని తన స్వర్ధం కోసం యువతను గంజాయికి బానిసలుగా చేసి ఉపయోగించుకుంటునరని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్, టిడిపి పట్టణ,రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, గోవాడ శివా, కంచర్ల సుధాకార్, నీరుదు సురేష్, అడుసుమిల్లి శ్రీనివాసరవావు, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, తాడంకి మరియదాసు, జెబిన్, షేక్ జానీషరీఫ్, యార్లగడ్డ సుధారాణి. అసిలేటి నిర్మల, నాగరాజు, తదితరలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యమే నిరుద్యోగ సమస్య : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో నానాటికి పేరిగిపోతున్న నిరుద్యోగ సమస్యకు ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణం అని మాజీ ఉపసభాపతి మండలి బుధప్రసాద్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం మండలి తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ కల్పన విషయంలో ఒక ప్రణాళిక లేకుండా వ్యవహారిస్తూ తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనేందుకు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు.

రెండవ డివిజన్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ రెండవ డివిజన్లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో పలుచోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ లేక పలుచోట్ల మురుగునీరు నిల్వ ఉండి దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, వీధి దీపాలు కొన్నిచోట్ల పనిచేయడం లేదని డివిజన్ ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని అలాగే కొన్ని ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిని ప్రయాణికులకు వాహనదారులకు అసౌకర్యంగా ఉందని కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వెంటనే స్పందించాలని బండి రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ ,జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి, డివిజన్ ఇంచార్జిలు కర్రీ మహేష్ పినిశెట్టి వేణు,వడ్డీ చిరంజీవి, ఈవన వన బాబు, కొండ మేస్త్రి, సాయనశివ, తోట భాస్కర్,గంపల కృష్ణ,ఊచ చంటి, భీరం సుదర్శన్, అర్జ రామకృష్ణ,ఎడుం బాకులవాసు, తోట రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన ఇటుక రాయి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోఆదివారం సాయంత్రం ఉరుములు, గాలులుతో కూడిన ఆకస్మికంగా కురిసిన భారీ వర్షంఇటుక రాయిపరిశ్రమను ముంచెత్తింది. మండలంలోని కూచిపూడి, యద్దనపూడి, పెడసనగల్లు, మంత్రి పాలెం, కోసూరు ప్రాంతాలలో గల ఈ పరిశ్రమకు ఇటీవల కురుస్తున్న వర్షాలు నష్టాన్ని చేకూర్చాయి. యద్దనపూడి భీమనది ఛానల్ వద్ద ఆదివారం తయారు చేసిన దరిదాపు 32 వేల పచ్చి రాయి ఈ వర్షానికి తడిసిపోయి నీళ్లలో నానుతూ?.2 లక్షలు నష్టం వాటిల్లిందని నిర్వాహకుడు పెదపూడి కోటేశ్వరరావు తెలిపాడు. ఇదే విధంగా ఆయా ప్రాంతాలలో కురిసిన వర్షంతో పచ్చి ఇటుక రాయి నీళ్లకు అర్పితమైనది.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి : ఎమ్మెల్యే వంశీ మోహన్

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 3వ తేదీ నుంచి జరిగే 10 వతరగతి పరీక్షల్లో నియోజకవర్గంలోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే వంశీమోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ బాలబాలికలు భవిష్యత్ నిర్ణయించేది 10వతరగతి ఫలితాలని అన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక కోనేరు సెంటర్లో మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ చలివేంద్రం ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బందరు పండ్ల వర్తక సంఘ మాజీ ప్రెసిడెంట్ శ్రవణం సురేంద్ర నాథ్ (చిన్నా), సభ్యులు కర్నాటపు శ్రీనివాసరావు విచ్చేసి ప్రారంభించారు. అంతేకాకుండా ఈ చలివేంద్రం ద్వారా ప్రతీ రోజు అయ్యేఖర్చులు తమ సంఘం తరపు నుండి సాయం చేస్తామని హామీ అన్నారు. ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు చళ్ళని ద్రాక్ష జ్యూస్ పంపిణీ చేశారు. నిత్యం రద్దీగా ఉండే కోనేరు సెంటర్లో మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభించడంతో ప్రయాణీకులు, బాటసారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం మైత్రీ ఫౌండేషన్ వారు పండ్ల వర్తక సంఘం నాయకులకు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైత్రి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా వంతులైన క్రీడాకారులకు నా సహకారం : ఎంపీపీ అనగాని

విశాలాంధ్ర-గన్నవరం : జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులనుగన్నవరం ఎంపీపీ అనగాని రవి అభినందించి ప్రతిభా వంతులైన క్రీడాకారులకు నా సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీపీ అన్నారు. విద్యార్థులువిద్యతోపాటు క్రీడలలో రాణించాలని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక బాలుర ఉన్నత పాటశాలలో కరాటే మాస్టర్ పుప్పులూరి వెంకటరావు శిక్షణలో కటాస్ అండర్ 14 విభాగం ప్రదమస్థానంలో జే సాయి రోషన్, పి షణ్ముఖ సాయిలు గోల్డ్ మెడల్స్, ద్వితీయ స్థానంలో కే. చంద్రచూడ్, డి.మాన్య, డి మద్విత, వరుసగా గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. అండర్14 కుమితే విభాగంలో కే చంద్రచూడ్, పి షణ్ముఖ సాయి, డి మాద్విత ప్రధమస్థానంలో నిలచి బంగారు పతకాలు సాధించారు. ద్వితీయ స్థానంలో. జే సాయి రోషన్ నిలచి వరుసగా గోల్డ్, సిల్వర్‌మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సెక్రెటరీ దా. చిప్పాడ చంద్ర శేఖరరావు, కృష్ణాజిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, ఫౌండర్ ప్రెసిడెంట్ ముక్కామలసుబ్బారావు, అంతర్జాతీయ వాకర్స్ అసోసియేషన్ కేబినెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి దళితవాడలో జై భీం దీక్ష స్వీకరించాలి : సత్తిబాబు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అంబెద్కర్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళెందుకు ప్రతి దళితవాడలో జై భీం దీక్షలు చుశీఏపట్టేలా చైతన్యం తీసుకురావాలని విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాత ఎడ్లంకలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ ఆధ్వర్యంలో 200 మంది జై భీం దీక్ష స్వీకరించారు. భారతీయ భౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు భేతాల సుదర్శన్ వీరందరికి పంచశీల కండువాలు కప్పి దీక్ష ఇచ్చారు. ఈ కార్యక్రమంలకు ముఖ్య అతిధిగా పాల్గొని సత్తిబాబు మాట్లాడుతూ అంబెద్కర్ జీవితం అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శనీయం అని ఎన్ని కష్టాలు ఎదుర్కోన్న ఎన్ని ఓడిదుడుకులు వచ్చినా నైతిక విలువలతో ఆయన జీవితం సాగించారని అన్ని మతాలలో అధ్యాయనలు చేసిన తరువాత కొన్ని లక్షల మందితో బౌద్ధం స్వీకరించారని ఆయన మరో 5 సం॥రాలు బ్రతికి ఉంటే కోట్లాది మంది బౌద్ధం తీసుకొనేవారని చెప్పారు. బౌద్ధం అంటే మతం కాదని విలువలతో కూడిన జీవన విధానం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బేతాల శరత్, రిటైర్డ్ ఈఓపిఆర్‌డి దాసి సీతారామరాజు, 7 న్యూస్ రిపోర్టర్ రమేష్‌లతో పాటు సామాజిక వర్గంలోను పలు ప్రాంతాల నుండి పెద్దఎత్తున యువకులు పాల్గొన్నారు.

కోడి పందేలపై మెరుపు దాడి

విశాలాంధ్ర-కోడూరు : కోడూరు ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ ఆదివారం కోడిపందెల వేసే వారిపై మెరుపు దాడి చేశారు. ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉల్లిపాలెం పరిధిలో వారిధి సమీపంలో కోడి పందెలు జరుగుతున్నాయి సమాచారం రావటంతో సిబ్బందితో కలిసి వారిని పట్టుకోవటం జరిగింది అని 9 మంది పందెపురాయుళ్ళను, ద్విచక్ర వాహనంలు, 2 కోళ్ళను 3400 నగదును స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలియ చేసారు.

పట్టాభి స్మారక భవనంపై వివక్ష తగదు

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్వతంత్ర సమరయోధుడు, పోరాటాల స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి మచిలీపట్నం నగర కార్పోరేషన్ గత సంవత్సర కాలం నుండి అనుమతులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి, కొట్టే వెంకటరావు పాత్రికేయులతో మాట్లాడుతూ అధికార పార్టీ ఎంపీ బాలశౌరి, అధికార పార్టీ శాసనసభ్యుడు పేర్ని నానిల మధ్య విభేదాలతో మచిలీపట్నం నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని దుయ్యబట్టారు. మచిలీపట్నానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి ఆ మహనీయుడి పేరుకి చిహ్నంగా యూనియన్ బ్యాంక్ వారు రూ.40 కోట్ల పైబడిన నిధులతో ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడే విధంగా స్మారక భవనం నిర్మించి ఆ భవనం ద్వారా అనేక రకాలైన శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉపయోగపడేటట్లు చేస్తుంటే పాలకుల అంతర్గత విభేదాలతో అభివృద్ధిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. రాధా రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు, బుల్లెట్ ధర్మారావు మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య కుల మతాలకు అతీతంగా మచిలీపట్నం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మహెూన్నతమైన వ్యక్తి అని గుర్తు చేశారు. ఆంధ్రజాతీయ కళాశాల స్థాపనకు విశేష కృషి చేసిన పట్టాభి సీతారామయ్య కృషి వల్ల ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు వేమూరి రామకృష్ణారావు, పి.వి. ఫణికుమార్, ధూళిపాళ్ళ శ్రీరామచంద్రమూర్తి, నున్న అరవిందు కుమార్, మత్తి వెంకటేశ్వరరావు, క్రోవి పాండురంగారావు, వాలిశెట్టి సుధాకర్, మట్టా దత్తుడు, సూరిశెట్టి హరికృష్ణ, విన్నకోట సుబ్బారావు, జరుగు వెంకట సుబ్బారావు, వెన్న ఫణి, బాలాజీ, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, గుడిసేవ విజయ్ కుమార్, అక్కిందాస్, బంకు నాయుడు, మహిళా నాయకురాలు వరుదు రమాదేవి, లంకి శెట్టి నీరజ, భారతి, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

10లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి : కమిషనర్ మురళీకృష్ణ

విశాలాంధ్ర-గుడివాడ : సోమవారం నుండి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో జరిగే 10వ తరగతి పరిక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ఏజికె మున్సిపల్ ఉన్నతపాఠశాలలో ప్రభుత్వం పాఠశాల 10వ తరగతి విద్యార్థులుకు ఉపాధ్యాయులు పరిక్షలలో వచ్చె సబ్‌జెక్టులు, వాటికి వచ్చే సమాదనలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పాఠశాలను సదర్శంచి పలు చూచనలు చేశారు.

పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించాలని శ్రీరామా వెల్ఫేర్ సోసైటీ కన్వీనర్ తోట శ్యామ్‌కిశోర్‌నాయుడు అన్నారు. ఆదివారం నేటి నుండి జరిగే 10వ తరగతి పరీక్షలకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదువుతూ హాజరయ్యే 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు స్కెల్‌లు, పెన్నులు. పెన్సిల్స్ శ్యామ్‌కిశోర్ అందచేసి మాట్లాడారు. విద్యార్థులు వారి వారి జీవితాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు ఇదే సరిఅయిన సమయం అని కష్టపడి చదివి ఉన్నత ర్యాంకులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ, మోపిదేవి, నాగాయలంక, కోడూరు, చల్లపల్లి మండలాల్లోని హాస్టల్స్‌లో చదువుతున్న 70 మంది ంవిద్యార్థినీ విద్యార్థులకు అందచేసి పరీక్షలల్లో పాటించాల్సిన మేళుకువులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎయస్‌డబ్యూఓ కె సాల్మన్ రాజు హాస్టల్ వార్డెన్‌ల్లు ఆర్ ప్రసాద్‌రావు, బాబురావు, రవి, వై శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గోన్నారు.

మాదిగలపై కేసులు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కురుక్షేత్ర సభలో మాదిగలపై పెట్టిన కేసులు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుని సంఘటనలో కాపులపై పెట్టిన కేసులను గుంటూరులో ముస్లింలపై పెట్టిన కేసులను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అలాగే ఇటీవల జరిగిన అమలాపురం ఘనటకు సంబంధించిన కేసులు కూడా ఎత్తివేస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. మాదిగలు ఏం పాపం చేశారని 2017లో కురుక్షేత్ర సభలో మాదిగలపై పెట్టిన కేసులు ఎత్తివేయలేదని ప్రశ్నించారు. వాల్మీకి, బోయలను ఎస్టీల్లో కలుపుతామని దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేరుస్తూ కేంద్రానికి సిఫార్సు చేసిన సీఎం ఎస్సీలను ఎ,బి,సి,డి గ్రూపులుగా విభజించాలని 28 ఏళ్ళుగా మాదిగలు తమ వాటా కోసం పోరాడుతున్న విషయం గుర్తించలేక పోయారా అన్నారు. వైసిపి పార్టీ అధికారంలోకి రావటానికి మాదిగల ఓట్లు అవసరమైనప్పుడు, మాదిగల హక్కులు గుర్తించరా అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేంద్రాన్ని ఒప్పించి ఎ,బి,సి,డి చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే మాదిగల ఓట్లను వాడుకొని, నమ్మించి, మోసగిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. జాతి హక్కుల సాధనకై మే 1 నుంచి 175 నియోజకవర్గాల్లో పర్యటించి మాదిగలను మేల్కొల్పుతామన్నాంరు. ఈ సమావేశంలో ఎఎస్ టిఆర్ జిల్లా అధ్యక్షులు మందా. నాగ మల్లేశ్వరరావు, పాల్వాయి, పూనూరు జార్జి, చుక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చదవటం మాకెంతో ఇష్టం

విశాలాంధ్ర-అవనిగడ్డ : చదవటం మాకెంతో ఇష్టంగా సమయాన్ని వృదా చేయ్యకుండా చదువుకుంటున్నామని పాఠకులు పేర్కోంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువత చేడు దారి పడకుండా సెల్‌ఫోన్‌లతో కాలయాపన చేయ్యకుండగా ప్రతి ఆదివారం కూడా చదువుకొనే కార్యక్రమాన్ని గ్రంధాలయంలో ఏర్పాటు చేసింది. అందులో భాగంగా పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు పాఠకులు విద్యార్థులు పెద్దఎత్తున గ్రంధాలయాలకు వచ్చి చదవటం మా కిష్టం కార్యక్రమంలో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు కృషి చేస్తున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు వారివారికి అవసరమయిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతూ వారికి గ్రేడ్-1 గ్రందాలయ అధికారి జీ ప్రభుదాస్ సూచనలు సలహాలు అందిస్తూ అందచేస్తున్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-వత్సవాయి : ఈనెల 3 తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లుగా మండల విద్యాశాఖ అధికారి లాహెూరి నాగరాజు తెలిపారు... మొత్తం 14 పాఠశాల నుండి 507 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారని మండల కేంద్రమైన వత్సవాయి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏ విభాగం నందు 197 మంది విద్యార్థులు 11 మంది ఇన్విజిలేటర్లు మరియు బి విభాగం నందు 189 మంది విద్యార్థులు 11 మంది ఇన్విజిలేటర్స్ లను నియమించినట్లుగా వీరిలో 262 మంది బాలురు 245 మంది బాలికలు పరీక్షకు హాజరు కాబోతున్నారని పరీక్ష నిర్వహణ కొరకు చీఫ్ సూపరిండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్, మరియు ఇన్విజిలేటర్ సిబ్బందిని నియామకం జరిగిందని మంచినీరు, టేబుల్స్, కరెంటు,టాయిలెట్స్ ముందస్తుగానే అవసరమైన వనరులను ఏర్పాటు చేశారని... కావున విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా సమయానికి 30 నిమిషాల ముందు హాజరు అవ్వాలని తెలిపారు.

పరీక్షా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను అధికారులు పరిశీలించారు. ఎనిమిది జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒక ఎయిడెడ్ పాఠశాల, ఐదు ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలతో కలిపి 691 మంది విద్యార్థులు ఏడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. 65 మంది పరీక్షలు రాసేకూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ (ఓ ఎస్ ఎస్ సి) కు పెడసనగల్ హై స్కూల్ హెచ్ఎం కే శిరీష (సిఎస్), చిట్టూరు హైస్కూల్ ఎస్ ఎ వై రాధాకృష్ణ (డివో), 155 మంది పరీక్షలు రాసేమొవ్వ "ఏ"కేంద్రం కుకోసూర్ హెచ్ఎం బి నాగమణి (సీ.స్), చినముత్తేవి హై స్కూల్ ఎస్.ఏ. వివిఎస్ ప్రసాద్ (డివో), 147 మంది పరీక్షలు రాసే మొవ్వ"బి"(ఒకేషనల్) కేంద్రంకు వెంకటాపురం హెచ్ఎం టి డేవిడ్ రాక్ ఫెల్లార్ (సిఎస్), కొడాలి హై స్కూల్ ఎస్ ఏ.డివి రమణకుమారి (డివో), 98 మంది పరీక్షలు రాసే కోసూరు (ఓ ఎస్ ఎస్ సి) కేంద్రంకు భట్లపెనుమర్రు హైస్కూల్ హెచ్ఎం సి హెచ్ ఎస్ కే బి సుబ్రహ్మణ్యం (సిఎస్), పెడసనగల్లు హైస్కూల్ ఎస్ ఏ. పి శ్రీనివాసరావు(డివో), 73 మంది పరీక్షలుకు హాజరయ్యే కాజహైస్కూల్ కు కూచిపూడి హై స్కూల్ హెచ్ఎంఏ.లక్ష్మి కుమారి (సీ.స్), భట్లపెనుమర్రు హై స్కూల్ ఎస్ ఏ. జి .శేషగిరిరావు(డివో), 63 మంది పరీక్షలు రాసే హై స్కూలుకు ముక్కొల్లు హై స్కూల్.హెచ్ఎం టి ప్రసాద్ (సిఎస్), తరకటూరు హై స్కూల్ ఎస్ ఏ. చండిక సత్య కుమార్ (డివో)లు నియమితులైనారు. ఆయా పరీక్ష కేంద్రాలను ఆదివారం కూచిపూడి ఎస్సై డి సందీప్ పర్యవేక్షణలో సిబ్బంది పరిశీలించారు.

ఉద్యమాలతోనే ఉద్యోగాల సాధన

విశాలాంధ్ర-నందిగామ: ఏఐవైఎఫ్ నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాల ముఖ్యనాయకులు వర్క్‌షాప్‌లో ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర పిలుపు ఉద్యమాల ద్వారానే ఉద్యోగాలు సాధించుకావాలని స్థానిక సమస్యల పై పోరాటాలకు యువత సిద్ధం కావాలని అఖిల భారత యువజన సమాఖ్య మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. స్థానిక రైతుపేట చంద్రరాజేశ్వర రావుభవన్‌లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ముఖ్య నాయకుల సమావేశం షేక్ మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఈశ్వరయ్య, పరుచూరి రాజేంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత యువత మీద ఉంది అని అధికారం లోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక్క జాబు నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గత 8 సంవత్సరాలలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ విడుదల చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎల్ఐసి ,కోల్ ,విశాఖ ఉక్కు పరిశ్రమ , లను అంబానీ అదా నీ లాంటి వ్యక్తులకు కట్టబెట్టుతూ, వారికి ఊడిగం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాని ఆస్తుల నష్టాన్ని పూడ్చేందుకు సామాన్య ప్రజల మీద భారాలు మోపుతున్నారని ఒకపక్క సామాన్యుడికి కొనుగోలు శక్తి 41 శాతానికి దిగజారి పోతుంటే మరోపక్క సామాన్యులు అవసరమైనటువంటి సాధారణ వస్తువులు, గృహ ఉపకరణాలు, తినే పదార్థాల మీద పన్నుల భారం మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తున్నారని డిజిటల్ ఇండియా పేరుతో ప్రజలకు డిజిటల్ సేవలను పరిచయం చేస్తున్నామని చెప్పి ఇప్పుడు యూపీఐ ఫోన్ పే గూగుల్ పే పేటీఎం లాంటి యాప్లకు లావాదేవీలు చేసినట్లయితే పన్నులు కట్టాలి అంటూ పేద ప్రజల మీద గుదిబం డలు వేస్తున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అలా చేస్తూ ఉంటే రాష్ట్రంలో నేను ఏమీ తక్కువ తినలేదు అని అన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తు న్నారని ఎన్నికల సమయంలో పాదయాత్ర చేస్తూ నేను ఉన్నాను నేను విన్నాను అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ ఇవ్వడం లేదని ఉద్యమాలతోనే ఉద్యోగాలు సాధించుకుంటామని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం యువజన సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ సాంస్కృతిక యువజన సమ్మేళనాలను జయప్రదం చేయలన్నారు.

మే 20 నుండి 24 వరకు గుంటూరులో నిర్వహించనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక రాజకీయ సాంస్కృతిక యువజన సమ్మేళనాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరంకుశ విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాటానికి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించామని, ఈ శిక్షణా తరగతులకు వైఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ సంతోష్‌కుమార్, కేరళ మాజీ మంత్రి వినయ్ విశ్వం, మాజీ నాయకులు కే నారాయణ, మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ, వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ ఖాసీం, విక్షణం ఎడిటర్ వేణుగోపాల్ వంటి ప్రముఖులతో పాటు విద్యావేత్తలు మేధావులు పాల్గొని పలు అంశాలపై చర్చిస్తారని, యువజన సమ్మేళనాల జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, విజయవాడ నగరసమితి సభ్యులు జి కోటేశ్వరరావులు మాట్లాడుతూ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు జాతీయ సమితి పిలుపులో భాగంగా ప్రచారం ఆందోళనలో పాల్గొనాలన్నారు. రోజురోజుకు ఆన్‌లైన్‌లో పెరిగిపోతున్న మోసాలు అశ్లీలత నియంత్రించాలని ఏప్రిల్ 10న రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అధికారులకు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా దివంగత సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి, పతాకాన్ని జి కోటేశ్వరరావు ఎగరవేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, కార్యదర్శి షేక్ సుభాని, ఎంద్రపల్లి భాను, సీపీఐ సీనియర్ నాయకులు జూనెబోయిన శ్రీనివాసరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, సహాయ కార్యదర్శి కట్ట చామంతి, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జిల్లేపల్లి తుఫాన్, మన్నే హనుమంతరావు, జోజి, నాగరాజు, గులాం మహమ్మద్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు తాటిపైడియ్య, యువజన సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఆదర్శ కమ్యూనిస్ట్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-విజయవాడ : చివరివరకు పార్టీ కోసం నిబద్ధతగా ఉన్న ఆదర్శ కమ్యూనిస్ట్ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు అని సీపీఐ నందిగామ నియోజక వర్గ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు అన్నారు. మునగచర్లలో చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా సిద్ధాంతం కోసం ఎర్రజెండాని విడవకుండా పనిచేసినటువంటి నిబద్ధత గల నేత వెంకటేశ్వర్లు అని కొనియాడారు. తుదిశ్వాస వరకు ఎర్రజెండా కోసం పనిచేసిన వెంకటేశ్వర్లు లేనిలోటు మునగచర్ల గ్రామానికి కమ్యూనిస్టు పార్టీకి తీరదన్నారు. వారి కుటుంబ సభ్యులు పార్టీ అభ్యున్నతి కోసం పనిచేయాలని కోరారు.

సీపీఐ 59వ డివిజన్ సభ్యులు బాల హనుమంతరావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 59 వ డివిజన్ పార్టీ సభ్యులు కామ్రేడ్ దాచేపల్లి బాల హనుమంతరావు అలియాస్ చంటి (61) శనివారం సింగ్‌నగర్ లోని తన ఇంటి వద్ద ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు 59వ డివిజన్‌లోని హనుమంతరావు నివాసానికి వెళ్లి ఇంటి వద్ద ఉంచిన భౌతికయంపై పార్టీ జండా కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సింగ్‌నగర్ ప్రాంతంలో పార్టీ సభ్యుడుగా ఉంటూ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారు. ప్రస్తుతం 59వ డివిజన్ కమిటీ సభ్యుడుగా కొనసాగుతున్నారు. ఆ ప్రాంతంలో కార్పోరేటర్లుగా పని చేసిన కామ్రేడు తమ్మిన దుర్గారావు, తమ్మిన దుర్గ గార్ల గెలుపుకు కృషి చేయటం, అనంతరం కూడా ఆ ప్రాంతంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేశారని కొనియాడారు. హనుమంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. డివిజన్ పార్టీ కార్యదర్శి ఎస్‌కె.సుభానీ, మాజీ కార్పోరేటర్ తమ్మిన దుర్గ, 30వ డివిజన్ కార్యదర్శి ఎం.రవికుమార్, సింగరాజు. సాంబశివరావులు శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్రంలో చట్ట బద్ధమైన పాలనలేదు

రాజకీయ ప్రయోజనాల కోసం అరెస్టులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో చార్టర్డ్ అకౌంటెంట్‌ల పరిస్థితి దారుణంగా ఉందని ఏపీ ప్రొఫెషనల్ ఫోరం అధ్యక్షులు నేతి మహేశ్వరరావు అన్నారు.చార్టెడ్ అకౌంట్ లో అరెస్టుల్లో చట్టబద్ధత ఎంత అనే అంశంపై ఆదివారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహిన మహేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ అన్నారు అక్కడ నుంచి ఎంతోమంది జీవితాలను తారుమారు చేశారన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు,ఉపాధి లేకుండా చేసిన ఘనత జగన్ దే ఇబ్బందులు ఉంటే సరిచేసుకోవాలని చెప్పడం ప్రభుత్వం విధి అన్నారు.అమర్ రాజా విషయంలో ప్రభుత్వం తీరు సరి కాదు అన్నారు. ప్రభుత్వానికి నచ్చక పోతే అందరినీ పంపేలా కుట్ర చేయడం దుర్మార్గం అన్నారు. సీనియర్ జర్నలిస్టు అంకబాబుని సీఐడీ వేధింపులకు గురి చేసిందన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎపిలో ఆడిటర్స్, లాయర్లు, వైద్యులు పై దాడులు పెరిగాయి వృత్తి నిపుణులను ప్రభుత్వం టార్గెట్ చేస్తుంది చట్టాలని అతిక్రమించి వ్యక్తిగత ంగా చర్యలు తీసుకోవడం ఖండిస్తున్నాం ఆడిటర్ గా ఉన్న వ్యక్తులను అరెస్టు చేయడానికి నియమనిబంధనలు ఉన్నాయి వాటిని తుంగలో తొక్కి ప్రభుత్వం కక్ష సాధించడం సరి కాదు రాజకీయ ఉద్దేశాలతో చేసే చర్యలు ను అందరూ ఖండించాలి అక్రమాలు నిర్ధారణ కాకుండా ఎలా అరెస్టు చేస్తారు ఈ అంశాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళతాం అన్నారు.ఈ సమావేశంలో చార్టెడ్ అకౌంటెంట్ రామారావు, సుంకర రాజేంద్రప్రసాద్,ఉప్పులేటి దేవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చటం అభినందనీయమని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ 36వ డివిజన్ ఆధ్వర్యంలో నక్క రాములు కోటేశ్వరమ్మ ట్రస్ట్ స్మారక చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం పార్టీ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి. కోటేశ్వరావు పాల్గొని చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు మండిపోతున్న సమయంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయటం అభిందనీయమని, పద్నాలుగు సంవత్సరాలుగా కొనసాగించడం చాలా గొప్ప విషయమన్నారు. తల్లి తండ్రులను వారి పట్ల ప్రేమని మర్చిపోయి ఆశ్రమాలలో వదిలివేసే సంఘటనలు చూస్తున్న నేటి పరిస్థితుల్లో నక్క వీరభద్రరావు తన తల్లి తండ్రుల పేర్లతో ప్రేమని ట్రస్టుగా చేసి ప్రజలకు నిరంతరం తోడ్పడుతూ అందుబాటులో వుండటం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, మహిళా సమాఖ్య కార్యదర్శి నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, డివిజన్ నాయకులు గుర్రం జమలయ్య, మందడి రామకృష్ణ, న్యాయవాదులు కే అన్నా రావు, గొరైపర్తి శ్రీనివాసరావు, గుర్రం ఏడుకొండలు, నగర కార్యవర్గ సభ్యులు వీరయ్య, బుద్దే రాజా, లింగ బత్తుల శివకుమార్, కె. రామరాజు, మహిళ సమైక్య డివిజన్ కార్యదర్శి నక్క రాజ్యలక్ష్మి , మందడి సామ్రాజ్యం, అన్నామాలై సక్కుబాయి, భారతమ్మ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓర్సు భారతి, డివిజన్ నాయకులు జడగం భాస్కర్, సాయి, గుర్రం కుమార్, జి శ్రీనివాసరావు, యోగ గురువులు ఎంవి కృష్ణయ్య, కె హరిబాబు, స్థానిక పెద్దలు మహిళలు పాల్గొన్నారు అనంతరం 500 మందికి అన్నదానం, మజ్జిగ పంపిణీ చేశారు.

భావితరాలకై దేశాన్ని రక్షించుకుందాం

- సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర చైర్మన్ వడ్డే శోభనాద్రీశ్వరరావు
- ఘనంగా భారత్ బచావో రాష్ట్ర ప్రథమ మహాసభ
- నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక
- ఏపీ కౌన్సిల్ చైర్మన్‌గా సీహెచ్.భాస్కరరావు, సలహా మండలి చైర్మన్‌గా వడ్డే శోభనాద్రీశ్వరరావు

వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీహెచ్.భాస్కరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : భావితరాల కోసం మన దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర చైర్మన్ వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిచ్చారు. భారత్ బచావో (ఐక్య సంఘటన వేదిక) ప్రథమ మహాసభ సామాజిక కార్యకర్త రంగారెడ్డి అధ్యక్షతన ఆదివారం విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ పలు రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలలో భేద భావాలను రెచ్చ గొట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. పది ఏళ్ల పరిపాలనలో రాజ్యాంగ వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. ప్రపంచంలో రెండవ కుబేరుడిగా ఎదిగేందుకు అదానికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. మోడీ లాంటి ప్రజాస్వామ్యవాది మరెక్కడా లేరని అమిత్ షా అంటున్నాడని తెలిపారు. దేశంలో వేదాంత సంస్థకు డెబ్బై రెండు వేల కోట్ల రూపాయలు, గుజరాత్ లో నూట యభై నలుగు వేల కోట్లు రూపాయల ఒప్పందం కుదిరిందని తెలిపారు. ప్రజల సంపాదనను క్రోని క్యాపిటల్ పద్ధతిలో దోచుకుంటున్నారన్నారు. సామాన్య ప్రజలపై, రైతులపై ధరల భారాలు వేయటాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీలన్ని ఐక్యమై ప్రజాతంత్ర హక్కుల పరరక్షణకై మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక, ఆర్థిక పరిస్థితిలను గమనిస్తే ఆందోళనకరంగా ఉందన్నారు. మతం ఎప్పుడైతే రాజ్యపరిపాలనాలో కలిసిందో అప్పుడు ఫాసిజంకు దారితీస్తుందని తెలిపారు. భావితరాలకు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అందించడం కోసమే భారత్ బచావో ఉద్యమ లక్ష్యం అన్నారు. భారత్ బచావో విధి విధానాలను వివరించారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అధీనంలో విద్య కషాయికరణ, సంస్కృతి కషాయికరణ, రాజకీయం కాషాయికరణగా మార్చేస్తుందని, చరిత్ర వక్రీకరణ ఈ దేశంలో జరిగినంతగా మరేదేశంలో జరగలేదని తెలిపారు. నేటి నుండే మన పిల్లలకు శాస్త్రీయ ఆలోచన కలిగించేలా కృషి చేయాలని కోరారు. భారత్ బచావో మత గ్రంథం కాదని, ఫాసిజానికి వ్యతిరేకంగా నిలబడేవరందరూ, అన్ని రాజకీయపార్టీలు, సంఘాలు, వ్యక్తులు, దేశ అభివృద్ధి కోరేవారు, రావచన్నారు. అప్పుడే బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను అడ్డు కోవడం ద్వారా ఆర్య ముక్త భారత్ ఏర్పడి దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల విధానంలో రాజకీయ పార్టీలకు వేరువేరు అభిప్రాయాలు ఉన్నా బీజేపీని అధికారంలోకి రానీవ్వకుండా ఉండటానికి ఒక విధానం ఉండాలని సూచించారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే కనీసం అభిప్రాయాలు వ్యక్తం చేయటానికి సమాశాలు పెట్టుకునే అవకాశం కూడా ఉండదని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓడించటం ద్వారా బీజేపీని దూరం చేయాలన్నారు. భోజన విరామం తరువాత జరిగిన సభకు సీతామహాలక్ష్మి, కె ఎం సుభాన్ అధ్యక్షత వహించారు. భారత్ బచావో ద్వారా మోడీ మతోన్మాద నిరంకుశ ప్రభుత్వాన్ని ఎండగడుతూ, ఆరెస్సెస్ ఫాసిస్ట్ భావజాలాన్ని బట్టబయలు చేస్తూ భారత రాజ్యాంగం పీఠిక విలువలను వార్డు, గ్రామ స్థాయి వరకూ ప్రచారం సాగించడానికి కార్యక్రమాన్ని నిర్దేశించుకున్నట్లు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. భారత్ బచావో ఏపీ కౌన్సిల్‌కు సీ.భాస్కరరావును చైర్మన్ గా, 30 మంది సభ్యులతో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ప్రజాతంత్ర మేధావులతో రాష్ట్ర సలహా మండలిని ఏర్పాటు చేశారు. ఈ సలహా మండలికి మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు చైర్మన్‌గా ఉన్నారు. ఈ సభ సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి వి రమణ రెడ్డి, సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పొలిట్బ్యూరో సభ్యులు హరి ప్రసాద్, ద్రావిడ సమ్మేళనం కన్వీనర్ ఆకురాతి మురళీకృష్ణ, ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణరావు, స్టెప్ నాయకులు ప్రత్యూష సుబ్బారావు, ఆంధ్రా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాల్లో పని చేసిన విశ్రాంత ప్రొఫెసర్లు కే. ఎస్ చలం, సత్యపాల్, నూరు అబ్దుల్ భాష, ఎన్. అంజయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరైయ్యారు.

3,500 మందికి అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తూర్పు నియోజక వర్గంలోని 15 డివిజన్ రామలింగేశ్వర్‌లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ భక్త బృందం(వీఎంఆర్ రోడ్డు) ఆధ్వర్యంలో ఆదివారం 3500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అలాంటి 3,500 అన్నదానం చేయటం గొప్పవిషయమని శ్రీరామ భక్త బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, శ్రీరామ భక్త బృందం(వీఎంఆర్ రోడ్) పవన్‌కుమార్, రమేష్, రత్నం, సురేష్, విజయ్, శివ, రాము, ఉమా, బాలకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్, తోపుడు బండి వితరణ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేదల స్వయం ఉపాది నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు తూర్పు నియోజక వర్గంలోని 6వ డివిజన్‌లో ఇద్దరికి టిఫిన్ బండి, ఫ్లాట్ ఫారం బండిని ఆదివారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక స్థితిగతులపై ఏమాత్రం అవగాహనలేని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ప్రజలు రోజు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సేందుకు పనిలేక అనేక మంది వీధినపడ్డారన్నారు. కొద్దిపాటి ఉపాది కలిగినవారు పెరిగిన ధరలు, పన్నుల కట్టలేక రోజు గడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

సంక్షేమ పథకాల పేరుతో ఇచ్చే రూ.10, 15వేలు కారణంగా ఆస్తి, చెత్త పన్నులు, నిత్యవసర వస్తువుల ధరలపై పన్నులు వేసి ఏడాదికి ఒక్కో కుటుంబం నుంచి రూ.లక్ష వరకు పిండుకుంటున్నారని తెలిపారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా దోపిడీకి గురవుతూ ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. దీనిలో భాగంగా డివిజన్‌కు చెందిన ధనలక్ష్మి, నారాయణకు టిఫిన్ బండి, ఫ్లాట్ ఫారం బండిని అందించి ఆర్థిక తోడ్పాటునిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీ.గంగాధర్, పీ.మోహన్‌రావు, ఎం.గురునాథం, పఠాన్ మధార్‌బీ, షేక్ భాషా పాల్గొన్నారు.

ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా : ఉదయభాను

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వైయస్సార్ ఆసరా పథకంతో అక్కా చెల్లెళ్లకు ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం ఉక్కు కళావేదికలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా మూడో విడత నగదు చెక్కును రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, సతీమణి సామినేని విమలభాను చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని,మూడున్నరేళ్లలో 93.5% హామీలను నెరవేర్చారు అన్నారు.2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఓట్ల కోసం పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు రుణాలు చెల్లిస్తానని చెప్పి వారిని నిలువునా మోసం చేశారని ఆరోపించారు.దీంతో అక్క చెల్లెమ్మలు బ్యాంకులో రుణాలు చెల్లించకపోవడంతో ఏ గ్రేడ్ లో ఉన్న సంఘాలన్నీ డీ గ్రేడ్ లోకి పడిపోయాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ,యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ కౌన్సిలర్లు వట్టెం మనోహర్,నూకల సాంబ,పందుల రోశయ్య,గింజుపల్లి వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆరోగ్యానికి రూ.30 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వత్సవాయి మండలం కంభంపాడు గ్రామానికి చెందిన బేతంపూడి గోపి,సుప్రియ దంపతుల ఆరు నెలల పాప విజయవాడలోని అంకూర్ ఆసుపత్రి నందు ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని ఆ గ్రామ నాయకులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను దృష్టికి తీసుకురావడంతో చిన్నారి వైద్యానికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం గ్రామ నాయకులకు అందించారు.అనంతరం మాట్లాడుతూ ఊపిరితిత్తులతో బాధపడుతున్న చిన్నారి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి మరింత సహాయం అందేలా చేస్తానని తెలిపారు.

ఉత్సాహంగా జి అహింసా రన్ ఫర్ పీస్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీతో) ఆదివారం విజయవాడలో నిర్వహించిన జీటోఅహింసా రన్ ఫర్ పీస్ అండ్ అహింస రన్‌కు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు ఒలింపియన్ పీటీ ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియం లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయ వాడ పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటాతో కలిసి ఐఐఎఫ్ఎల్ జీటో అహింసా రన్‌ను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌కు అథ్లెట్లు, క్రీడాప్రేమికులు, వాకర్స్, ఇతరుల నుండి వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విజయవాడలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో 2,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఓఏ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి.ఉష మాట్లాడుతూ విజయవాడ ప్రతిభ గల రన్నర్లు, స్ప్రింటర్లుగా పేరుగాంచిందని, జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పలువురు పతకాలు సాధించారని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా పెద్ద సంఖ్యలో ప్రజలు జీటో అహింసా రన్‌లో పాల్గొనడం గొప్ప రోజు అని ఆమె అన్నారు. నేను జీతో అహింసా రన్‌కు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా రోజుల తర్వాత విజయవాడ వచ్చానన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డీసీపీ విశాల్ గున్ని, జైటో ఫౌండర్ చైర్మన్ రమేష్ జైన్, విజయవాడ చాప్టర్ చైర్మన్ అశోక్ గోలేచా, చీఫ్ సెక్రటరీ మనీష్ దోషి, లేడీస్ వింగ్ చైర్‌పర్సన్ త్రాప్తి జైన్, చీఫ్ సెక్రటరీ సంగీతా నస్‌వత్, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆకుల హైమతో కలిసి గన్నవరంలో ఉన్నారు. ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, డాక్టర్ జి సమరం, డాక్టర్ ఎంసీ దాస్ తదితరులు పాల్గొన్నారు.

పిటి ఉషకు సన్మానం

ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ (ఏపీఏఏ) ఆది వారం విజయవాడలోని నోవా టెల్‌లో భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు ఒలింపియన్ పిటి ఉషను ఘనంగా సత్కరించింది. ఐఓఏ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత పిటి ఉష మొదటిసారి విజయవాడకు వచ్చి జీతో అహింసా రన్ ఫర్ పీస్‌లో పాల్గొన్నారు. ఏపీఏఏ ప్రధాన కార్యదర్శి ఆకుల హైమ, ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి ఏవీ రాఘవేంద్రరావు, భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి కేసీహెచ్ పున్నయ్య చౌదరి, డబుల్ ఒలింపియన్ సత్తి గీత, క్రీడా సంఘం ప్రతినిధులు కేపీ రావు, విశ్వనాథ్, రమేష్ జైన్, పీటీ ఉష భర్త శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు న్యాయం చేయండి : కెపి.రావు

భారత ఒలింపిక్ సమాఖ్య చొరవ తీసుకుని రాష్ట్రంలో ప్రతిభా వంతులైన క్రీడాకారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ (రిజిష్టర్ 175/1961) ప్రధాన కార్యదర్శి కెపి.రావు , భారత ఒలింపిక్ సమాఖ్య అధ్యక్షురాలు (ఐఓఏ) పిటి.ఉషను కోరారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని నోవోటెల్‌లో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ తరపున వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు సమర్ధవంతమైన శిక్షణ ఇప్పించి, క్రీడాహౌళిక వసతులు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

అన్నదానంకు రూ.13వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు విశాఖ జిల్లా అనకాపల్లి కి చెందిన ధూళిపాళ్ల వెంకట లక్ష్మణ్ కుమార్ 13000 వేల రూపాయలు విరాళం గా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ ఇంజ0 చెన్నకేశవరావు జె ఎస్ వి ప్రసాద్ పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు.

పిడుగుపాటుకు గేదె మృతి

విశాలాంధ్ర-వీరులపాడు: జుజ్జూరులో ఆదివారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన వర్షం పడటంతో జుజ్జూరు గ్రామ శివారులో కోలా నాగేశ్వరరావు తన గేదలు మేపుతుండగా పిడుగుపాటుకు గురై ఒక గేదె అక్కడికక్కడే మరణించినది. మరణించిన గేదె నాలుగు నెలల సూడి గేదె అని యజమాని తెలిపాడు. పిడుగుపాటు సంభవించిన సమయంలో అదే ప్రదేశంలో ఇంకొక నలుగురు తమ గేదెలను మేపుతున్నారు. అదృష్టవశాత్తు మిగిలిన వారికి, గేదెలకు ఎటువంటి ప్రాణాపాయం సంభవించలేదు.

CHANGE OF NAME

I, Immaneni Venkata Satish Kumar, S/o Immaneni Divakara Venkata SubbaRao R/o 21-32/9, Mailurai Centre, Beside Duraga GYM, Pantakalava Road, Gollapudi, Vijayawada, NTR (Dt), A.P, Pin: 521225. have Changed my Father name Immaneni Divakara Venkata SubbaRao to Immaneni Diwakara Venkata SubbaRao . Hence called as Immaneni Diwakara Venkata SubbaRao Same as intimated to General public